Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(3), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# మహి - పాత్ర చిత్రణ

డా. ఎ. సునీత,
అసోసియేట్ ప్రొఫెసర్
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్),
బేగంపేట.

తెలుగు సాహిత్యంలో ఆధునిక స్త్రీ వాద రచయిత్రిగా విశిష్ట స్థానాన్ని సంపాదించిన రచయిత్రి కుప్పిలి పద్మగారు. వీరు సుమారు నూట నలభై ఐదు కథలు రాశారు. పది కథా సంపుటాలు, ఆరు నవలలు మూడు మ్యూజింగ్స్, మూడు కవితా సంపుటాలు వెలువరించారు. వీరు రచించిన మహి నవల 2004 వ సంవత్సరంలో నవ్య వార పత్రికలోను, 2005 లో తెలుగు నాడి అమెరికా పత్రికలో సీరియల్‌గా ప్రచురితమైంది.

తెలుగు సాహిత్యంలో కొత్త ఒరవడిని తీసుకొచ్చింది. స్త్రీవాద సాహిత్యం. పితృ స్వామ్య సమాజంలో స్త్రీలు సామాజికార్థిక రాజకీయ రంగాలలో అణచివేతకు దోపిడీకి గురి కావడానికి గల కారణాలను వెలికి తీసింది. లింగ వివక్ష లేని నూతన సమాజ నిర్మాణానికి సూత్రీకరణలు అందించింది. ఈ నేపథ్యంలోనే దేశ సర్వతోముఖాభివృద్ధికి మహిళల భాగస్వామ్యం అనివార్యమైందని గుర్తించిన భారత ప్రభుత్వం 2001వ సంవత్సరమును “మహిళా సాధికారితా సంవత్సరంగా ప్రకటించింది. సాధికారత స్త్రీ వాద సాహిత్యంలో ఒక అంశం. స్త్రీవాద సాహిత్యం కోరేది స్త్రీలకు స్వేచ్ఛ మరియు స్త్రీలకు తమ జీవితం మీద తమకు స్వాతంత్ర్యం. ఇంచుమించు ఈ సమయంలోనే వచ్చిన మహి నవలలో మహిళల జీవన స్థితి గతులను అంచనా వేయడం, మహిళల జీవితాలపై మహిళలకు అధికారం కల్పించడానికి కావలసిన పరిస్థితులను చిత్రించిన తీరు, అదే విధంగా సాధికారితను సాధింప చేసుకునే అవకాశాలను అందిపుచ్చుకోవడానికి నిర్దేశించిన అంశాలను పరిశీలించడం ఈ వ్యాస ప్రధాన ఉద్దేశ్యం.

ఈ నవలేతి వృత్తంలో కథానాయిక మహి తనకంటూ కొన్ని స్థిరమైన అభిప్రాయాలు, ఆదర్శాలు, తనవైన నిర్ణయాలు తీసుకొని అమలు పరచుకోగల ఆధునిక యువతి, విద్యావతి, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన మహి తన ప్రమేయం లేకుండానే తన జీవిత ముఖ్య ఘట్టాలైన విద్య వివాహం వంటి విషయాలలో తన ఇంట్లో జరుగుతున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తుంది. తనకు సంబంధించిన ఏ విషయంలోనైన కుటుంబంలోని వారి సలహాల కన్న తన నిర్ణయాన్ని ప్రధానంగా చేసుకొని దిశానిర్దేశం చేసుకునే ఆధునిక యువతిగా మహిని తీర్చి దిద్దారు రచయిత్రి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(3), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మహికి సాగర్‌తో వివాహనిశ్చయం జరుగుతుంది. ఒక రోజు మత ఘర్షణలలో చిక్కుకున్న మహిని సిద్ధార్థ అనే వ్యక్తి కాపాడి తన ఇంట్లో ఆశ్రయం కల్పిస్తాడు. ఈ సంఘటన సాగర్‌కు, అతనింట్లో వారికి సందేహాస్పదం అవుతుంది. ఈ సంఘటన పట్ల సాగర్ ప్రతిస్పందించిన తీరు. అనుమానపు వైఖరి మహిని ఆలోచింప చేస్తాయి. ఈ సందర్భాన్ని గురించి సాగర్ మహిని ప్రశ్నిస్తూ, మహి ఏ మాత్రం పరిచయం లేకుండా ఎందుకు తీసుకెళతాడు నువ్వేలా వెళ్ళుంటావు అలా వాళ్ళింట్లో ఉన్నప్పుడు మీ ఇద్దరి మధ్య ఏం లేదా? ... ఏం లేకుండానే అతను నువ్వు వెళుతుంటే స్టేషన్‌కు ఎందుకొచ్చాడు? ఎవరికైనా తను చేసుకోబోయే అమ్మాయి సంపూర్ణంగా తనకే వుండాలని వుంటుంది కదా. అదేం పొరపాటు కాదు కదా ఈ విషయాన్ని మాట్లాడకుండా నో చెప్పటం ఎందుకని ఇలా వచ్చా ఇంట్లో తెలియదు చెడ్డవాడిననుకోకు మొత్తం ఏం జరిగిందో చెప్పు మహి" అంటూ నిలదీస్తాడు. మంచివాడిని అనే ముసుగులో సాగర్ ప్రదర్శించిన అనుమానపు వైఖరి, పర్సనల్‌గా వుంచాల్సిన అంశాలను పబ్లిక్‌గా చర్చకు పెట్టి తనను కించపర్చడానికి ప్రయత్నించడం మహికి నచ్చదు.

అసలు సాగర్ తనను ఇష్టపడటానికి కారణం తన అందం, నెమ్మదితనం అని అపుడె తెలుస్తాయి మహికి. తనపై నమ్మకం, గౌరవం లేని సాగర్‌తో వివాహాన్ని తిరస్కరిస్తుంది మహి. ఆ తర్వాత తనను ఇష్టపడిన చైతన్యను, అతని కుటుంబాన్ని పరిశీలించిన మహి కోడలును జీవితాంతం “ఔట్ సైడర్” గా చూసే ఆ కుటుంబంలో ఇమడలేనని తెలుసుకొని చైతన్యతోను వివాహాన్ని తిరస్కరిస్తుంది.

స్త్రీవాద సాహిత్యం కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తుందనే విమర్శ వుంది. దీనికి గల కారణాలను విపులంగా వివరించారు రచయిత్రి. కోడలు స్థానంలో వున్న స్త్రీని జీవితకాలం పాటు ఔట్ సైడర్‌గానే చూసే సంస్కృతి కుటుంబాలలో వుందని ఇది స్త్రీలకు కుటుంబ జీవితం పట్ల ఏవగింపును, నిర్లిప్తతను మిగులుస్తుందని లావణ్య, విజయల అనుభవాలు ద్వారా వివరించారు.

పితృస్వామ్య సమాజం స్త్రీకి నిర్ధేశించినది కుటుంబ జీవితం. ఆ కుటుంబంలోనే ఒక వైపు పుట్టింట్లో తమది కాదు అనే నిర్లక్ష్యం, వివక్షతో పెరగాల్సి రావడం. అత్తింటికి వెళ్ళాక అక్కడ ఔట్ సైడర్‌గానే జీవిత కాలం పాటు మిగిలిపోవాల్సి రావడం స్త్రీలకు కుటుంబ జీవితం “ఔట్ సైడర్” స్థానాన్ని తప్ప ఏమి మిగల్చ లేక పోయింది. ఈ భావజాలం పట్ల నిరసన వ్యక్తం చేస్తుంది మహి, అందుకే తను కోడలిగా అత్తింట్లో ఔట్ సైడర్‌గా వుండటానికి ఇష్టపడని మహి, తనింట్లో తన తల్లి వదినను ఔట్‌సైడర్‌గా చూడటాన్ని భరించలేకపోతుంది. ఒకసారి తన తల్లితో “నీలో చాలా విషయాలు నాకు నచ్చుతాయమ్మ కాని వదినతో నీ ప్రవర్తన నచ్చదు. వదినెను నీవెప్పుడు ఔట్ సైడర్‌గా చూశావు అంటూ నిలదీస్తుంది.” మరో సందర్భంలో మహి తన అన్నయ్యల గురించి చెబుతూ “మా అన్నయ్యలు ఎంతో మంచి వాళ్ళని అంతా అనుకొంటారు. ఇంట్లో సినిమాలు, టి.వి ప్రోగ్రామ్స్, వంటావార్పు ఇలాంటి పైపై విషయాలలో మాత్రమే అంతా కలసి మాట్లాడుకోవచ్చు అనుకుంటారు. ముఖ్య విషయాలు మాత్రం మీకు తెలియకుండా చర్చించాలని అనుకొంటారు. అందులో మీ పార్టిసిపేషన్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(3), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఉండాలను కోరు. పెళ్ళైతే ఇలాంటివెన్నో పడాలి కదా" అని వదినెతో అంటుంది. స్త్రీలకు ఆర్థిక భాగస్వామ్యం, నిర్ణయాధికారం ఉన్నప్పుడే సాధికారత సాధ్యమౌతుంది. ఎంతో కొంత మంచివాళ్ళుగా సమాజ ఆమోదం పొందిన తన అన్నయ్యలే నిర్ణయాధికారం విషయం వచ్చేసరికి వదినెలను పక్కన బెట్టడమును గుర్తించింది మహి. దాని పట్ల తన నిరసనను వ్యక్తం చేస్తుంది.

ఈ నవలలో మహి వదినె విజయను, పిల్లలను భర్త రామచంద్రరావు నిర్లక్ష్యంగా చూస్తాడు. మహి తప్ప ఇంట్లో అందరు విజయ పట్ల నిర్లక్ష్య వైఖరినే ప్రదర్శిస్తారు. తన భర్త కుటుంబంలో తన స్థానాన్ని గుర్తించడం కాని, తన వారు తన పట్ల చూపే ప్రవర్తనను పట్టించుకోవడం గానీ చేయకపోవడం వల్లనే తనకు ఈ పరిస్థితి వచ్చిందని గ్రహిస్తుంది. ఒకసారి విజయ "రామచంద్ర రావుతో" మీరెలా విజయతో వున్నా పర్వాలేదు. నేనెప్పుడు మీ వాడినే అనేట్టు నీ ప్రవర్తన ఉంటే నేనూ వాళ్ళకు ముఖ్యమనీ, ఫ్యామిలీ మెంబర్ననీ ఎందుకు రియలైజ్ అవుతారు" అంటూ నిలదీస్తుంది. అత్తింటివారికి దగ్గర కావాలని విజయ ఎంత ప్రయత్నించినా రామచంద్రారావు విజయ పట్ల చూపే నిర్లక్ష్య వైఖరి విజయకు శాపంలా మారుతుంది ఎన్ని సం॥లు గడిచినా భర్త వైఖరిలో మార్పు రానందుకు విచారిస్తుంది. ప్రేమ రాహిత్యం, ఒంటరితనం క్రమక్రమంగా ఆమెలో నిర్లిప్తతకు దారి తీస్తాయి. స్త్రీ తన ఆలోచనలకు, ఆకాంక్షలకు స్థానం లేని యాంత్రిక జీవితానికి రాజీపడి లొంగిపోయి జీవిత కాలం పాటు ఔట్ సైడర్‌గా వుండనవసరం లేదని, వ్యక్తిగా తన ఉనికికి, అభిప్రాయానికి తావివ్వని కుటుంబ సంబంధాలను వదులుకోవడానికి సిద్ధపడటమే కోరదగినదిగా విజయ పాత్రను మలచిన క్రమంలో రచయిత్రి సూచించారు.

ఆడపడచు హోదాను పక్కనపెట్టి విజయ అనుభవిస్తున్న ఒంటరి జీవితాన్ని ప్రేమ రాహిత్యాన్ని గుర్తెరిగిన మహి ఆమె స్థానంలో నుండి సమస్యను అర్థం చేసుకొని తన సహకారాన్ని అందించడం, విజయ పిల్లల బాధ్యతలను తాను స్వీకరించడం వంటి విషయాల ద్వారా రచయిత్రి కుటుంబాలలో స్త్రీల మధ్య అధికార సంబంధాల కన్న ఆత్మీయ సంబంధాలు, వారిని మరింత సన్నిహితులను చేస్తాయని సూచించారు ఏ స్థానంలో వున్న స్త్రీలుగా తామంతా ఒకటి సమస్యల పరిష్కారంలో సంఘటితం కావల్సిన ఆవశ్యకతను గుర్తించి ప్రవర్తించేలా మహి పాత్రను మలచారు రచయిత్రి.

**ఆధార గ్రంథాలు**

1. కుప్పిలి పద్మ – మహి నవల
2. వల్లంపాటి వెంకట సుబ్బయ్య – నవలా శిల్పం
3. కాత్యాయనీ విద్మహే – మహిళా జనజీవన సమస్యలు.